ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 30
సంచిక : 150
పేజీలు : 3

గురువారం, ఫిబ్రవరి 19, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## డంపింగ్ యార్డ్ తొలగింపు చేయాలి

**- కమిషనర్ కి కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి వినతి**



**టి మీడియా , ఫిబ్రవరి 18 , ఖమ్మం రూరల్:** ఏదూలాపూరం మునిసిపాలిటీ: 32 వ డివిజన్లోని స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ను తొలగించాలని కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు పెద్ద తండాలోని 26వ డివిజన్ గల ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ మున్వర్ అలీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుట్టలు గుట్టలుగా పారబోస్తున్న చెత్త, వ్యర్థాలతో చెరువు కలుషితమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో 31, 32 డివిజన్లతోపాటు మంచినీటి రక్షిత పథకం ద్వారా నీరందుతున్న ప్రాంతాలు కలుషిత నీటిని తాగాల్సి వస్తుందన్నారు. అలాగే చెత్త వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లడంతోపాటు కాలుస్తుండటంతో పొగ గాలిలోకి వెళ్లి వాయు కాలుష్యము జరుగుతుందన్నారు.అలాగే స్మశాన వాటిక చుట్టూ పెరిగిన

మిగతా 3లో

# పల్లెల్లో 'బెల్ట్' చిచ్చు..

## -వైన్ షాప్ నిర్వాహకుల నయా దందా

**టీ మీడియా ఫిబ్రవరి 18 కామేపల్లి:** 'పచ్చని పల్లెలే.. ప్రగతికపట్టుగొమ్మలు' అనే నానుడి ఏళ్లుగా ప్రచారంలో ఉంది. కానీ, ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని గ్రామాల్లో పచ్చని పల్లెల్లో బెల్ట్ చిచ్చు ఆందోళనకు గురి చేస్తోంది. ఎక్సైజ్ శాఖ ఆదేశాల ప్రకారం వైన్ షాపుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం మద్యం విక్రయించాలి. అలాంటిది ప్రభుత్వ ఆదేశాలను బేఖాతారు చేస్తూ వైన్షాపు నిర్వాహకులు సరికొత్త బెల్ట్ దందాకు తెర లేపారు. ప్రభుత్వం సైతం పల్లెల్లో ఉన్న బెల్ట్ షాపులను నియంత్రించడానికి ఎక్సైజ్ శాఖ అధికారులకు మౌఖికంగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.మండల కేంద్రంలో మూడు వైన్ షాపులు మద్యం. విక్రయిస్తున్నాయి. ఆయా షాపుల నుంచి నిత్యం గ్రామాల్లోని బెల్ట్ షాపులకు యథేచ్ఛగా మద్యం సరఫరా అవుతోంది. మండల వ్యాప్తంగా సుమారు 300 వరకు బెల్ట్ షాపుల నిర్వాహణ300వరకు బెల్ట్ షాపుల నిర్వాహణ కొనసాగుతోంది. ఒక్క మండల కేంద్రంలోనే 300కి పైగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటే దందా ఏలా నడుస్తుందో ఊహించుకోవచ్చు. ఈ తతంగం అంతా బహిరంగంగానే నడుస్తున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తిన్నట్లుగా వ్యవహరించడం గమనార్హం.

**రిటైల్ షాపుల పేరుతో హోల్సేల్ దందా.**

మండల కేంద్రంలోని వైన్ షాపుల నిర్వాహకులు మందుబాబులకు నిబంధనల మేరకు మద్యం విక్రయాలు చేయాలి. ఎక్సైజ్ శాఖ చట్టం ప్రకారం వ్యక్తులకు బీర్లు, ఫుల్ బాటిళ్ల పరిమితికి లోబడి మాత్రమే విక్రయించాలి. ఇక్కడ మాత్రం అలాంటి సూచనలు మచ్చుకు కూడా కనిపించవు. ఆటోలు, బైక్లపై వచ్చే బెల్ట్ షాప్ నిర్వాహకులకు పదుల సంఖ్యలో బీర్లు, బ్రాందీ, విస్కీ బాటిళ్లను కాటన్లకు కాటన్లు సరఫరా చేయడం పరిపాటిగా మారింది. ఇంత జరుగుతున్నా.. ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లుగా మామూలుగానే వదిలేస్తుండడంతో పలు అనుమానులు వ్యక్తం అవుతున్నాయి.

**సీక్రెట్గా సిండికేట్.**

మండల కేంద్రంలోని వైన్ షాపుల రూటే సపరేటు అన్న చందంగా తయారైంది. పేరుకు మాత్రం రిటైల్గా ఎంఆర్పీకే మద్యం విక్రయాలు జరుగుతున్నట్లుగా కనిపిస్తుంది. కానీ, అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. ఇటీవల మండల కేంద్రంలో ఉన్న మూడు వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్గా మారారు. మండలంలో ఉన్న గ్రామాలను షాపునకు ఏడు గ్రామాల చొప్పున లక్కీ డ్రా రూపంలో పంచుకోవడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ప్రైవేట్ వ్యక్తులను ఏర్పరుచుకుని గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులపై ఆజమాయిషీ చెలాయించడం కొస మెరుపు. ఇంత తతంగం జరుగుతున్నా.. వైన్ షాపులపై, బెల్ట్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సంబంధిత అధికారుల చిత్తశుద్ధిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుడుంబాపై ఉక్కుపాదం మోపుతున్న సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై వల్లమాలిన ప్రేమ చూపించండంతో ప్రజలు అంతా మామూలుగాజరిగే తతంగమేనని గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ తీస్తారో.. లేదో వేచి చూడాల్సిందే.





### బెల్ట్ షాపులను నిరోధించాలి

బెల్ట్ షాపులను విచ్చలవిడిగా నడపడం వల్ల యువత చెడు మార్గంలో వెళ్తంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలపై ఆర్థికభారం పడుతోంది. మైనర్లకు సైతం మద్యం విక్రయించడం వల్ల మద్యం మత్తులో బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. మండలంలోని మహిళలు మండల ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.

## అక్రిడేషన్లు పొందడంలో ఇబ్బందులను తొలగించండి

**-ఖమ్మం జిల్లా కలెక్టర్ కి డబ్ల్యూజేఐ ప్రతినిధుల వినతి**



**టి మీడియా , , ఫిబ్రవరి 18, ఖమ్మం:** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం (ఐ అండ్ పీఆర్) జారీ చేసిన 'ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025' లో కొన్ని నిబంధనలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు 'అక్రిడేషన్ కార్డులు' పొందడంలో ఇబ్బందిగా మారాయని, వాటికి వెంటనే సవరణలు చేయాలని కోరుతూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ప్రతినిధులు కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి వినతి పత్రం సమర్పించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో అనుదీప్ దూరిశెట్టిని కలిసిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. ఎస్ రావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబరావు, బొడ్డుపల్లి రవీందర్ అక్రిడేషన్లు పొందడంలో చిన్న పత్రికలు, డెస్క్,ఇండిపెండెంట్, వెబ్ సైట్, కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సారి 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే లేవని తెలిపారు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారని, ఫోటో గ్రాఫర్ కు కూడా కార్డు లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అలాగే, 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని, ఈ మూడు కేటగిరీల్లో డెస్క్ జర్నలిస్టులకు, జిల్లాలో ప్రచురణ కేంద్రం వుంటే ఒక్కొక్క కార్డు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇవి ఆయా పత్రికల్లో

మిగతా 3లో

## వంద శాతం సోలార్ విద్యుత్

**-వినియోగ గ్రామం**

**గండుగులపల్లి: ఎమ్మెల్యే జారె**



**టి మీడియా , ఫిబ్రవరి 18, దమ్మపేట:** మండల పరిధిలోని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్వగ్రామమైన గండుగులపల్లిలో ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అమలు చేస్తున్న సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తూ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలకు సౌర విద్యుత్ సదుపాయాలు కల్పిస్తోందని, ఈ క్రమంలో పైలట్ ప్రాజెక్ట్గా గండుగులపల్లి గ్రామం 100% సోలార్ విద్యుత్ ఉపయోగించే గ్రామంగా ఎంపిక కావడం గర్వకారణమని, ప్రస్తుతం సోలార్ ప్యానెల్లు అవసరమైన పరికరాల అమరికల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందడంతో పాటు విద్యుత్ బిల్లుల భారం తగ్గి వారికే అదనపు ఆదాయం లభించనుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు సోలార్ విద్యుత్ తోడ్పడుతుందని, గ్రామీణాభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. గండుగులపల్లి రాష్ట్రానికి ఆదర్శ గ్రామంగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## రంజాన్ కు ముస్తాబైన అశ్వాపురం జామా మసీద్...

**రంగురంగుల విద్యుత్ కాంతులతో మసీదుకు శోభాయానం.**

**టి మీడియా , , ఫిబ్రవరి 18, అశ్వాపురం:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీదును గురువారం ప్రారంభమయ్యే రంజాన్ మాసంను పురస్కరించుకొని ముందస్తుగా రంగురంగుల విద్యుత్ కాంతులతో జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. అత్యంత పవిత్రమైన ఈ రంజాన్ మాసంలో కఠోరమైన ఉపవాస దీక్ష చేపడుతూ ముస్లిం సోదరులు ప్రతిరోజు ఉదయాన్నే లేచి సహరి చేసి సాయంత్రం ఇఫ్తార్ వరకు కనీసం మంచినీరు కూడా ముట్టుకోకుండా, ఉమ్మి కూడా మింగకుండా అత్యంత కఠోరంగా ఉపవాస దీక్షను చేపడతారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు విరివిరిగా దానధర్మాలు తోటి వారికి సహాయ సహకారాలు చేస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో 5 పూటల నమాజ్ చేస్తూ దేవుని సన్నిధిలో( మసీదులో) ఎక్కువ సమయం గడిపి ఆ అల్లాను స్మరించుకుంటారు. తమ కోరికలను తీర్చాలంటూ వేడుకుంటారు. తాము చేసిన తప్పులను మన్నించి తమను సద్ మార్గంలో నడపాలని ప్రార్థిస్తారు. రంజాన్ మాస ప్రారంభం సందర్భంగా ముస్లిలందరూ ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో... అశ్వాపురం జామా మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు మరియు మత గురువులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో మిషన్ వాక్ ఫిజియోథెరపీ



**22న ఉచిత శిబిరం**

**టీ మీడియా,ఫిబ్రవరి18, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మిషన్ వాక్ పౌండేషన్ హై ఆధ్వర్యంలో 22వ తేదిన ఉచిత ఫిజియోథెరఫీ రిహాబిలిటేషన్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పౌండేషన్ పౌండర్, న్యూరో రిహాబి ఎడ్యుకేటర్ డాక్టర్ రవి బాదావత్ తెలిపారు. పక్షపాతం, స్ట్రోక్, వెన్నుముక్క నరాల బలహీనత వంటి న్యూరో సమస్యలు ఉన్నవారు. పిల్లల సమస్యలైన సెరెబ్రల్ పాల్సీ, డెవలప్‌మెంట్ డిలే, అలస్యంగా నడక , మాట్లాడటామ్, పుట్టుకతో వచ్చిన కాళ్ల వంకరలు వంటి సమస్యలు ఉన్న వారికి ఫిజియోథెరపీలో మంచి ఫలితాలు లభించాయని డాక్టర్ రవి తెలిపారు. కారేపల్లిలో నిర్వహించే ఉచిత ఫిజియోథెరపీ రిహాబిలిటేషన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

**-చంద్రుపట్ల వరకు రోడ్డు నిర్మాణకి 67 కోట్లు**

**-మరమ్మతులకు కోటి 80 లక్షలు మంజూరు**



**టి మీడియా , ఫిబ్రవరి 18,భద్రాచలం :** భద్రాచలం నుంచి చంద్రుపట్ల వరకు రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.67 కోట్ల ప్రపోజల్ సిద్ధం చేసి పంపించటం జరిగిందనీ. అందులో భాగంగా ముందుగా రోడ్డు తాత్కాలిక పనుల నిర్మాణం కోసం 1: 80 లక్షలు మంజూరు చేయటం జరిగిందని తెలుపుతూ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో భాగంగా కొన్ని రోజులుగా భద్రాచలం నుంచి చంద్రపట్ల వరకు రోడ్డు ప్యాచ్ వర్క్ (తాత్కాలిక నిర్మాణం) ఆర్ అండ్ బి శాఖ చేపడుతుందని తెలియజేశారు.కొందరు కావాలని ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై ఆరోపణ చేయటం పరిపాటిగా మారిందనీ, ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని కొందరు కావాలని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారనీ ఆ ప్రయత్నంలో తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండు సంవత్సరాల లోపు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టటం జరిగిందనీ, కొన్ని పనులు పూర్తి చేశామని, మరికొన్ని శంకుస్థాపనలు, మరి కొన్ని పనులు మంజూరు చేయటం జరిగిందనీ తెలిపారు.దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం ఎడ్ లాక్ నుంచి పర్ణశాల వరకు 60 లక్షలు మంజూరు చేయటం జరిగింది. అంతేకాకుండా భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం వాజేడు మండలాల్లో కొన్ని లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన కూడా చేయటం జరిగింది. అభివృద్ధిని చూడలేని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యేని టార్గెట్ చేస్తూ, విమర్శలు చేయటం సరైనది కాదు. ఇటీవల కాలంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం చూసి, విషయాన్ని జీర్ణించుకోలేని కొందరు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై విమర్శలు చేయటం పరిపాటిగా మారింది. అతి తక్కువ కాలంలో నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముందు వరుసలో ఉండటంతో జీర్ణించుకోలేని వారు విమర్శలు చేయటం పరిపాటిగా మారింది.

# మోకు దెబ్బ మండల కమిటీల ఎన్నిక

**-అధ్యక్షునిగా రెడ్డి మల్ల నరేంద్ర**

**టీ మీడియా, ఫిబ్రవరి 18 ,తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గౌడ సంఘం మోకు దెబ్బ మండల కమిటీల ఎన్నిక ఉత్సాహపరితంగా పిండిప్రోలు గ్రామంలో .గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలు పెద్ద సంఖ్యలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు. మండల అధ్యక్షునిగా రెడ్డి మల్ల నరేంద్ర ఏకగ్రీవంగా ఎన్నిక కాడ విశేషంగా నిలిచింది. సంఘం బలోపేతం గౌడ ల సామాజిక ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగం లక్ష్యంగా పనిచేస్తాదని నూతన అధ్యక్షడు తెలిపినారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకుడు బిల్లగిరి ధనుంజయ్ నరేందర్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపినారు.గౌడల ఐక్యత సంఘానికి బలం అని గ్రామస్థాయిలో కమిటీలు బలపెతం హక్కుల సాధన మరింత వేగవంతం అవుతుంది అని ఆయనపేర్కొన్నారు. పలువురు సంఘ ప్రతినిధులు గౌడ సమస్యలపై సమిష్టిగా పోరాడే సాధికారిక సాధించాలని సంకల్పాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఐక్యతతో నిరాదాలతో ముగిసింది.ఈ గౌడ ఒక సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా రెడ్డి మల్ల నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గార్ల కృష్ణ గౌడ్, సొంటి వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన



కార్యదర్శిగా చావుగాని ఉపేందర్ గౌడ్,అధికారిక ప్రతినిధిగా మల్లశీ సతీష్ గౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ గా పాసిని వెంకన్న, దొంత గాని సందీప్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్గా చామకూరి ఉపేందర్ గౌడ్, ఎన్నికైనారు ఈ సందర్భంగా వారికి నియమాక పత్రాలను ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాబా ముత్యాలరావు గౌడ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌడ హక్కుల కోసం గౌడ జాతి పరిరక్షణ కోసం జీతవృత్తిలో అనేక రకాలైన లోటుపాటులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి కావలసిన సహాయం అందించేలా కృషి చేయాలని వారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు వారికిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో బిల్లగిరి ధనుంజయ్,దొంత గాని సైదులు, దొంతగాని వీరభద్రం,గుంటి నాగేశ్వరరావు, బట్ట ఉపేందర్, బొమ్మగాని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక సమస్యల పరిష్కారం కొరకు జిఎం ను కలిసిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు

**చుంచుపల్లి, ఫిబ్రవరి 18 (నలుదిక్కులు):**కొత్తగూడెం ఏరియా లో పలు కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ను కలిసి చర్చించిన ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ వీకేటీసీ ఉపరితల గని లో ఉత్పత్తి ప్రారంభించి స్థానిక కార్మికుల తో ఖాళీలను సర్దుబాటు చేయాలని ఏరియా వర్క్ షాప్ లో క్లర్క్ ల కొరత ఉన్నందున కార్మికులకు రావలసిన ఇంక్రిమెంట్ లు ప్రమోషన్ లు పరిపాలన సంబంధిత పనులలో జాప్యం జరుగుతున్నదని కావున వెంటనే వర్క్ షాప్ లో క్లర్క్ ల ఖాళీలను నియమించాలని తెలిపారు.అదేవిధంగా కార్మికవాడ గౌతంపూర్ లోని స్విమ్మింగ్ పూల్ మెయింటెనెన్స్ మరియు స్విమ్మింగ్ కోచ్ కొరకు సిబ్బంది నీ కేటాయించాలని కోరారు సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు సానుకూలంగా స్పందించిన జిఎం త్వరితగతన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సీపీఐ పార్టీ నూతనంగా ఎన్నికైన 18వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హిమశ్రీని జిఎం షాలెం రాజుకు పరిచయం చేసిన ఏఐటీయూసీ నాయకులు నూతనంగా ఎన్నికైన కంచర్ల హిమాశ్రీకి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సందెబోయిన శ్రీనివాస్ పిట్ కార్యదర్శులు మధు కృష్ణ సౌజన్య, సిపిఐ పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జేములయ్య సిపిఐ నాయకులు పాటి మోహన్ మండల రాజు కోటి శివ సుదర్శన్మన్నెంపల్లి యశ్వంత్ పాల్గొన్నారు.

## పథకం ప్రకారమే హత్యాయత్నం



**కేసు వివరాలు వెల్లడించిన ఎస్ఐ మేడా ప్రసాద్**

**టి మీడియా , ఫిబ్రవరి 18, బూర్గంపాడు:** బీమా సొమ్ము కోసం స్నేహితుడిపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను బూర్గంపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మేడా ప్రసాద్ కేసు వివరాలను వెల్లడించారు. ఏపీలోని ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన కట్టా యశ్వంత్ ఈనెల14న రాత్రి మండల పరిధిలోని మోతే పట్టీనగర్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలయ్యాడని తెలుసుకుని యశ్వంత్ అత్త ములిశెట్టి రమ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని, అవి రోడ్డు ప్రమాదానికి గురై తగిలిన దెబ్బలు కావని భద్రాచలానికి చెందిన కట్టా సాయిదీపక్, భానుప్రకాష్ అనే వ్యక్తులు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం హత్యాయత్నం చేశారని అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టామన్నారు.అయితే మంగళవారం సాయంత్రం కట్టా సాయిదీపక్, భానుప్రకాష్ లు కారులో వెళుతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా యశ్వంత్ కు వారిద్దరూ స్నేహితులుగా చెప్పారన్నారు. భానుప్రకాష్ యాక్సెస్ బ్యాంకులో సేల్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్నాడని గత ఏడాది నవంబర్ నెలలో కట్టా యశ్వంత్ పేరుమీద వీరిద్దరూ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుని నామినీగా కట్టా సాయిదీపక్ కు ఉన్నారన్నారు. పథకం ప్రకారం 14న రాత్రి కట్టా యశ్వంత్ ను మోతే సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు తీసుకువెళ్లి అక్కడ అతనికి మద్యం తాగించారు. తిరిగి స్కూటీపై ఎక్కే సమయంలో వెనుక నుంచి రాడ్డుతో యశ్వంత్ పై దాడిచేసి హత్యాప్రయత్నం చేశారన్నారు. అయితే అతను చనిపోతే రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి తనకు వచ్చే రూ.2కోట్ల బీమా సొమ్ము తీసుకోవచ్చని ఈ నేరానికి పాల్పడినట్లు నేరం అంగీకరించారని ఎస్ఐ తెలిపారు. హత్యాయత్నానికి కారణమైన సాయిదీపక్, భానుప్రకాష్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.



## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు : భూక్యా వీరభద్రం**

**టీ మీడియా, ఫిబ్రవరి 18, కామేపల్లి:**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ (ఎం) కామేపల్లి మండల కమిటీ సమావేశం బుధవారం నాడు మండల పార్టీ కార్యాలయం గుండా బిక్షం రెడ్డి భవన్‌లో జరిగిన. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం అధ్యక్షతన.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.సీతారామ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో రోజు రోజుకు పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉపాధ్యాయ డీఎస్సీ నిర్వహించాలని కోరారు.మండల పరిధిలో పోడు భూములు, సాగులో ఉన్న పంచరాయి భూములకు తక్షణమే హక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీనివాస్, మండల నాయకులు కిన్నెర రామచంద్రయ్య, ఉప్పరి సూర్యనారాయణ, అడపా ఉపేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానాను పరిశీలించిన జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి

**టీ మీడియా,ఫిబ్రవరి18, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి షాదిఖానా, మస్జిద్ లను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎండీ.ముజాహిద్ బుధవారం సంధర్శించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరుల ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మసీద్, ఈద్గా, ఖబరస్తాన్ లను సందర్శించి అక్కడ సమస్యలను స్థానిక ముస్లిం పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ముస్లింలు ప్రార్థనలు చేసే ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్, విద్యుత్ లైట్లు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి చర్యలను చేపట్టాలని ముస్లిం పెద్దలు కోరగా వెంటనే స్పందించిన డీఎండబ్ల్యూవో ముజాహిద్ స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావుతో మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, మాజీ షాది ఖానా ఛైర్మెన్ షేక్ షఫీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, ముస్లిం పెద్దలు ఎండీ యాకుబ్ అలీ, షేక్ అబ్దుల్ మతీన్, షేక్ మీరా (టెంట్ హౌస్) పాల్గొన్నారు.



## గుండెపోటుతో వ్యక్తి మృతి



**టీ మీడియా,ఫిబ్రవరి18, సింగరేణి (కారేపల్లి):** గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం దుబ్బతండాలో బుధవారం చోటుచేసుకుంది. దుబ్బతండాకు చెందిన భూక్య శ్రీను(38) మణుగూరు లో బంధువుల ఇంటికి పనిపై వెళ్లాడు. అక్కడ భోజనం చేస్తుండగా గుండెలో నొప్పి రావటంతో భోజనం మీదనుండి లేచి చాతిలో నొప్పి వస్తుందని పక్కకు వెళ్లాడు. చాతిపై చేయి వేసి నెక్కిపెడుతూనే కుప్పకూలిపోయాడు. బంధువులు అతనిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతినికి భార్య మౌనిక ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే శ్రీను మృతితో దుబ్బతండాలో విషాధచ్ఛాయలు నెలకొన్నాయి.



## పూర్ణమైన భక్తితోనే భగవంతుని అనుగ్రహం

### ప్రవచన కర్తలకు ఘనం సన్మానం

**టీ మీడియా,ఫిబ్రవరి 18 ,కామేపల్లి:** మానవ జన్మలో ఒక్కసారైనా ప్రతి ఒక్కరు తనాతన ధర్మాన్ని పాటిస్తూ భగవంతుని పాదాలపై శిరస్సు వంచి మనసులో ఉన్న భావ జలాలను అర్పిస్తూసంపూర్ణమైన భక్తితో ఆరాధిస్తే భగవంతుని అనుగ్రహం పొందగలుగుతామని ప్రముఖ ప్రవచనకర్తలు భక్తులకు వివరించారు. అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిర 31వ వార్షికోత్సవం సందర్భంగా కామేపల్లి మండల కేంద్రంలో ఉన్న శివాలయం ఆలయంలో జరుగుతున్న హరే రామ నామ సంకీర్తన సప్తహంలో భాగంగా శివాలయ ఆలయ నిర్మాణం అధ్యక్షుడు గోట్టుపర్తి శివాజీ వారి భక్తమండలి కళాబృందం ప్రముఖ ప్రవచనకర్తలు మనం తేజశ్రీ కృష్ణమూర్తి శ్రీనివాస రామానుజ దాసు పోరండ్ల నెహ్రూ కోటగిరి రాము తదితరులు భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు బుధవారం, నాడు వారు ప్రసంగిస్తూ భక్తులు భగవంతుని అనుగ్రహం పొందటానికి మనకు 9 భక్తి మార్గాలు ఉన్నట్లు భాగవతం చెప్తుందని దీనిలో శ్రవణం కీర్తనం స్మరణం పాద సేవ అర్చనం వందనం దాస్యం సత్యం ఆత్మ నివేదన వంటి మార్గాలు ఉన్నాయని వీటిలో కీర్తన ద్వారా రామదాసు అన్నమయ్య త్యాగరాజు తులసీదాసు నిరాబాయి వంటి మహానుభావులు కీర్తనలు చేస్తూ అనుగ్రహం పొందగలిగారని వివరించారు. అనునిత్యం మానవుడు సన్మార్గంలో నడవాలంటే సనాతన ధర్మాన్ని పాటిస్తూ భగవన్నామస్మరణ ద్వారా భగవంతుని ఆశీస్సులు పొందగల వచ్చు అని వివరించారు సున్నితమైన ధర్మ విషయాలు భక్తులకు అనుగ్రహ భాషనా చేశారు

## అక్రిడేషన్లు పొందడంలో

పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరి పోనందున ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు 'అక్రిడేషన్ కార్డులు' ఇవ్వాలని కోరారు. డెస్కులో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, 'మహిళా జర్నలిస్టులు 33 శాతం లేని చోట ఆ కార్డులను మిగిలిన డెస్క్ జర్నలిస్టులకు ఇవ్వాలని, నిబంధనల్లో 'మాండేట్' అన్న పదాన్ని తొలగించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కార్డులు పొందాలంటే, ఇండిపెండెంట్ (ఫ్రీలాన్సర్) జర్నలిస్టులు 5 పాత కార్డులతో పాటు 6 నెలల్లో ప్రచురితమైన 20 బై లైన్ వార్తా క్లిప్పులు పపెట్టాలని విధించిన నిబంధనను సవరించాలని కోరారు. సీనియర్ జర్నలిస్టులు ఎక్కువగా చిన్న పత్రికలు, డిజిటల్ మీడియాలో వార్తలు రాస్తున్నందున, ఇండిపెండెంట్ జర్నలిస్టులు తమ వార్తలకు ఏ వేదికను ఉపయోగించుకున్నా , వార్త ఎక్కడ ప్రచురితమైనా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని సూచించారు. న్యూస్ వెబ్ సైట్లకు గడిచిన 6 నెలల్లో ... నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్స్ వుండాలన్న నిబంధన కూడా సరైంది కాదని పేర్కొన్నారు. డిజిటల్ మీడియాలో ఒక యూనిక్ విజిటర్ ఒక పేపర్ సబ్ స్క్రైబర్ తో సమానమని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 2.5 లక్షల సర్క్యులేషన్ వున్న పత్రికలనే పెద్ద పత్రికలుగా గుర్తించినప్పుడు, ఒక వెబ్ సైట్ కు నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్స్ వుండాలని నిబంధన పెట్టడం సమంజసం కాదని ఎర్కొన్నారు. ఇది పెద్ద పత్రికల సర్క్యులేషన్ కన్నా (డబుల్) చాలా ఎక్కువగా వున్నంద ఈ సంఖ్యను బాగా తగ్గించాలని కోరారు. అలాగే కేబుల్ టీవీ జర్నలిస్టులకు ప్రసార కేంద్రంలో (జిల్లాలో) 3 అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఇస్తున్నారని, వాటిని గతంలో లాగా 4 కార్డులకు పెంచాలని కోరారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను అర్ధం చేసుకొని తన పరిధిలో వున్న వాటిని పరిష్కరించాలని, లేని వాటిని సంబంధిత శాఖాధికారులకు పంపాలని కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి డబ్ల్యూజేఐ ప్రతినిధులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## డంపింగ్ యార్డ్ తొలగింపు చేయాలి

ముళ్ళ చెట్లు, కలుపు మొక్కలు తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించవలసిందిగా కోరారు. స్మశాన వాటికలో నీటి సరఫరా, మరుగుదొడ్లకు మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ పరిష్కారం చేస్తానని, హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఉత్తీర్ణత సాధించేలాప్రణాళికలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**టి మీడియా , ఫిబ్రవరి 18, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, పాఠశాలల్లో త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టరు డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మితో కలిసి ఎంఈఓలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్, తెలుగు విషయాలలో విద్యార్థులు వెనుకబడినట్టు గమనించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రీ-ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల్లో గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్య సభ్యులు కూడా విద్యార్థుల విజయంలో భాగస్వాములు కావాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్‌ను విఓఏ లు పర్యవేక్షించాలని సూచించారు. ఆకాంక్షిత విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, పాఠ్యసామగ్రిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసి అందించాలని తెలిపారు. బాలికలతో పోలిస్తే బాలుర ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారి హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రతి పదో తరగతి విద్యార్థిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలని, అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు . పదో తరగతి పరీక్షల ప్రారంభానికి ముందే అన్ని ఉన్నత పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వివరాలను నివేదికల రూపంలో సమర్పించాలని ఆదేశించారు. బాలికల మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఏవీ ఉండకూడదని స్పష్టం చేస్తూ త్రాగునీటి, మరుగుదొడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల లోపు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణుల వివరాలు, వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి/వృత్తి సమాచారంతో వీఓఏ లు సమగ్ర నివేదిక రూపొందించి సమర్పించాలని సూచించారు. నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జనం కోసం నర్సు భాయమ్మ పోరాటం

### -సిపిఎం నేతలు నివాళి.

**టి మీడియా , ఫిబ్రవరి 18, ఖమ్మం:** అమరజీవి గండూర్ కిషన్ రావు సతీమణి, బాణాపురం గ్రామ మాజీ సర్పంచ్ గండూరి నర్సుభాయమ్మ కు బుధవారం మామిళ్ళగూడెంలో జరిగిన సంస్మరణ సభలో పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈనెల 9 న ఆమె అనారోగ్యంతో మరణించారు. ఈరోజు అమెకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు యోధుడు వీర తెలంగాణ రైతాంగ పోరాటయోధుడు కామ్రేడ్ గండూరి కిషన్ రావు బాణాపురం ఏరియాలో పేద ప్రజల పక్షాన కూలి రేట్లు పెంపుదల కోసం, కుండ కొలతల్లో అక్రమ పద్ధతి తేడాకు వ్యతిరేకంగా పోరాడినటువంటి నాయకుడు కిషన్ రావు అని,అతను సతీమణి నర్సుబాయమ్మ కూడా పూర్తిగా తన జీవితాన్ని పేద ప్రజల కోసం, అణగారిన వర్గాల జనం కోసం తుది శ్వాస వరకు పోరాటం చేశారు అని కొనియాడారు.ప్రజల పక్షాన రైతుల పక్షాన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నటువంటి నాయకుడిగా భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న నాయకుడిగా ఖమ్మం తాలూకాలు కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందిన కామ్రేడ్ గండూరి కిషన్ రావు భూస్వాములు అత్యంత దారుణంగా సర్పంచ్ గా ఉన్న సమయంలోనే ఖమ్మం టౌన్ మామిళ్ళగూడెంలోనే చంపి వేయడం జరిగింది అని తెలిపారు. ఆ తర్వాత సర్పంచిగా కామ్రేడ్ గండూరి నర్సుబాయమ్మ తన భర్త ఏ ప్రజల కోసం అయితే పోరాటం చేసే వారే ఆ ప్రజల పక్షాన పని చేస్తూ ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవటంలో ముందు భాగాన నిలిచారు అని తెలిపారు.అగ్రకులంలో పుట్టినప్పటికీ పేదల పక్షాన పని చేసినటువంటి వ్యక్తి గండూరి నర్సుబాయమ్మ అని తెలిపారు. ఆనాడు మహిళా ఉద్యమం చేసిన మొదటి ఐదుగురు వ్యక్తుల్లో ఒకరు గండ్లూరి నర్సుభాయమ్మ ఒకరు అని తెలిపారు. నాడు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన అమె పోరాట పటిమను స్పూర్తితో నేడు ఈనాడు గండ్లూరి కుటుంబ సభ్యులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రజా ఉద్యమాల్లో వున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు సుబ్బారావు, జక్కంపూడి నాగేశ్వరరావు, పాండురంగారా, వనం నర్సింగరావు, గండ్లూరి రమాదేవి, జ్యోతి, సుధా, శైలజా, ఉమ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలలో అట్టహాసంగా వార్షికోత్సవం

### ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**టి మీడియా , ఫిబ్రవరి 18, చర్ల:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ కళాశాలల్లో నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, మెరుగైన వసతులు ఉన్నాయని కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ కళాశాలను పనిచేస్తున్నాయని గుర్తుచేశారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెల్లం వెంకట్రావు అనుభవాలను రంగరిస్తూ సుమారు రోజుకు 17 గంటలు కష్టపడి చదివి డాక్టర్ వృత్తి సాధించారని , విద్యార్థులు చర్ల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద గీతాలకు విద్యార్థులు వేసిన స్టెప్పులు అలరించాయి. దేశభక్తిని చాటిచెప్పే ప్రదర్శనలు అందరిలో స్ఫూర్తిని నింపాయి.బహుమతుల ప్రధానం విద్యా సంవత్సరం పొడవునా విద్య, ఆటపాటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధా నాచార్యులు నరేందర్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి వెంకటేశ్వర రావు, సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచి కృష్ణార్జునరావు, సులోచనా రాణి, ఎంపీడీవో ఈదయ్య, ఎంఈఓ పివి రమణ, కృష్ణవేణి, అధ్యాపకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు